## 1. ధిమ్మా నుండి స్వాతంత్ర్యము కొరకు ప్రార్థన :

*తండ్రీ ! నేను మీ ప్రేమకు పాత్రుడయ్యే బిడ్డను కాని, భయానికి లోబడి ఉండనని మీతో అంగీకరిస్తున్నాను. మహమ్మద్ ద్వారా బోధించిన ఇస్లాం యొక్క ఆధిపత్యాన్ని నేను తిరస్కరించుచున్నాను మరియు విడిచిపెడుతున్నాను. 'ఖురాన్ యొక్క అల్లాహ్' కు లోబడవలసిన వాటినన్నింటిని తిరస్కరించుచున్నాను. మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని మాత్రమే ఆరాధించుదునని ప్రకటించుచున్నాను.*

*నేను మా పితరులు గతంలో ఇస్లాం మతం, సమాజమునకు కట్టుబడి చేసిన వాటినన్నింటిని విడిచిపెట్టుచున్నాము మరియు వాటిని కొట్టి వేయుచున్నాము.*

*మేము ధిమ్మ ఒప్పందము మరియు దాని సూత్రాలకు లంగిపోయిన మా పితరుల పాపములకు పశ్చాత్తాపపడుచున్నాము. మరియు వారి పాపాలకు మీ క్షమాపణ కోరుచున్నాము.*

*ధిమ్మ, దాని ప్రతి నియమ నిబంధనలను తిరస్కరిస్తున్నాను. జిజ్యా పన్ను చెల్లింపు ఆచారమును  తిరస్కరించుచున్నాను, వాటి పద్ధతులన్నింటిని తిరస్కరిస్తున్నాను. ప్రత్యేకంగా మరణ శాపముల, మరణ ఆచార పోలికలన్నిటిని తిరస్కరిస్తున్నాను.*

*ధిమ్మ ఒప్పందమును క్రీస్తు సిలువ మేకులకు కొట్టివేసినాను. ధిమ్మాను బాహాటముగా వేడుకకు తీసుకొని వచ్చాను. దానికి నాపై ఎట్టి అధికారము లేదు. క్రీస్తు సిలువ మరణము ద్వారా ధిమ్మ  ఒప్పందము యొక్క ఆధ్యాత్మిక సూత్రాలను బహిర్గతం, నిరాయుధ, ఓటమి, మరియు అవమానానికి గురి అవుతున్నాయని నేను ప్రకటిస్తున్నాను.*

*ఇస్లాం పట్ల నాకున్న కృతజ్ఞత యొక్క తప్పడు భావాలను విడిచిపెడుతున్నాను.*

అపరాధ భావనలను విడిచిపెడుతున్నాను.

మోసమును మరియు అబద్ధములను విడిచిపెడుతున్నాను.

క్రీస్తుపై నా విశ్వాసము గురించి మౌనంగా ఉండటానికి నేను అన్ని ఒప్పందాలను త్యజించాను.

ధిమ్మ, లేదా ఇస్లాం గురించి మౌనంగా ఉండటానికి నేను అన్ని ఒప్పందాలను త్యజించాను.

నేను మాట్లాడతాను మరియు మౌనంగా ఉండను.

'సత్యము నన్ను స్వతంత్రునిగా చేయును' (యోహాను 8 : 32). నేను క్రీస్తులో పూర్తి స్వాతంత్ర్యమును పొందిన వ్యక్తిగా జీవించుటకు కోరుకొనుచున్నాను.

ఇస్లాం ద్వారా నన్ను, నా కుటుంబములను శపించిన విధానములన్నింటిని మా యొక్క పితరుల యొక్క శాపములను కొట్టివేయుచున్నాను.

ప్రత్యేకముగా మరణ శాపమును త్యజించుచున్నాను. మరణమా, నాపై నీకు ఎట్టి అధికారము లేదు !

ఈ శాపవచనములకు నాపై ఎట్టి అధికారము లేదని ప్రకటించుచున్నాను.

క్రీస్తు యొక్క ఆశీర్వాదములే నా ఆత్మీయ స్వాస్థ్యము అని ఆరోపించుచున్నాను.

బెదిరింపులను త్యజించుచున్నాను. యేసుక్రీస్తులో ధైర్యముగా ఉండుటకు కోరుకొనుచున్నాను.

నాపై ఉన్న నియంత్రణను, తంత్రములను త్యజించుచున్నాను. హింస మరియు నిందను, త్యజించుచున్నాను.

భయమును విడిచిపెడుతున్నాను. తిరస్కరించబడ్డాను అన్న భయమును విడిచిపెడుతున్నాను. నా ఆస్తి పాస్తులు మరియు కోల్పోతాననే భయమును నేను విడిచిపెడుతున్నాను. బానిసత్వపు భయమును విడిచిపెడుతున్నాను. బలత్కార భయమును విడిచిపెడుతున్నాను. నేను ఒంటరితనమనే భయమును విడిచిపెడుతున్నాను. నా కుటుంబమును కోల్పోతాననే భయాన్ని విడిచిపెడుతున్నాను. చంపబడతాననే భయాన్ని మరియు మరణ భయాన్ని నేను విడిచిపెడుతున్నాను.

ఇస్లాం యొక్క భయాన్ని విడిచిపెడుతున్నాను. ముస్లిం భయాలను విడిచిపెడుతున్నాను.

బహిరంగ మరియు రాజకీయ కార్యకలాపములలో పాల్గంటాననే భయాన్ని విడిచిపెడుతున్నాను.

యేసుక్రీస్తు అందరికి ప్రభువని అందరికి ప్రకటించుచున్నాను.

నా జీవితంలో ప్రతి విషయమును ప్రభువుకు సమర్పించాను. యేసుక్రీస్తు మా గృహాముకు ప్రభువైయున్నాడు. క్రీస్తు మా పట్టణమునకు ప్రభువై యున్నాడు. యేసుక్రీస్తు మా దేశమునకు ప్రభువై యున్నాడు. ఈ దేశములో ఉన్న ప్రజలందరకి యేసుక్రీస్తు ప్రభువై యున్నాడు. యేసుక్రీస్తు నా ప్రభువుగా నేను సమర్పించుకొనుచున్నాను.

నేను అవమానాన్ని విడిచిపెడుతున్నాను. క్రీస్తు నన్ను అంగీకరించాడని ప్రకటించుచున్నాను. నేను ఆయనను, ఆయనను మాత్రమే సేవించెదను.

నేను సిగ్గుకరమైన వాటిని విడిచిపెడుతున్నాను. సిలువ ద్వారా నా పాపములన్నింటి నుండి నేను కడగబడ్డానని ప్రకటించుచున్నాను. నాపై ఏ అవమానమునకు అధికారము లేదు మరియు క్రీస్తుతో ఆయన మహిమలో కూడా ఏలుదును.

ముస్లింల మీద నాకు మరియు నా పితరులకు ఉన్న ద్వేషమును బట్టి ప్రభువా మమ్మును క్షమించండి.
ముస్లింల మీద నున్న నా ద్వేషమును విడిచిపెడుతున్నాను. ముస్లింల పట్ల భూమిమీద నున్న ప్రజలందరిపై క్రీస్తు ప్రేమ ప్రకటించుచున్నాను.

సంఘము యొక్క పాపములు మరియు సంఘ నాయకులు తప్పగా ప్రవర్తిస్తే వారి తప్పిదములకు పశ్చాత్తాపపడుచున్నాను.

మనస్సు విరిగిపోవుటను త్యజించుచున్నాను. నేను క్షమించబడ్డాను మరియు క్రీస్తు ద్వారా దేవుని చేత అంగీకరించబడ్డాను అని ప్రకటించుచున్నాను.
దేవునితో సమాధానపరచబడ్డాను. దేవుని సింహాసనము యెదుట భూలోకమందున్న లేక పరలోకమందున్న ఏ శక్తి నా ముందు
నిలువ లేదు.

మన తండ్రి యైన దేవునికి ఏకైక రక్షకుడైన యేసుక్రీస్తుకు మరియు నాకు జీవము నిచ్చిన పరిశుద్ధాత్మ దేవునికి మాత్రమే కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.
ప్రభువైన యేసు క్రీస్తుకు సజీవమైన సాక్షిగా ఉంటానని నన్ను నేను సమర్పించుకొనుచున్నాను. సిలువను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను,ఆయన పునరుత్థానమును గూర్చి సిగ్గుపడువాడను కాను.

జీవముగల దేవుని బిడ్డనని, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు దేవుని, సజీవమైన బిడ్డనని, ప్రకటించుచున్నాను.

దేవుని విజయమును మెస్సియా విజయమును ప్రకటించుచున్నాను. ప్రతి మోకాలు ఆయన నామమును బట్టి వంగును, ప్రతి నాలుక
యేసుక్రీస్తు ప్రభువని తండ్రియైన దేవుని మహిమయని ఒప్పకొనును అని ప్రకటించుచున్నాను.

ధిమ్మ వ్యవస్థలో పాల్గన్న ముస్లిం సోదరులందరూ క్షమింపబడాలని ప్రకటించుచున్నాను.

*తండ్రియైన దేవా! ధిమ్మ నుండి దయచేసి నన్ను విడిపించుము, ధిమ్మ ఒప్పందము యొక్క ఆత్మనుండి మరియు ధిమ్మ ఒప్పందానికి అనుసంధానమైన ప్రతి భక్తిహీనమైన అంశములనుండి విడుదల చేయుము.*

*నన్ను పరిశుద్ధాత్మతో నింపుము మరియు యేసుక్రీస్తు రాజ్యము యొక్క ఆశీర్వాదములన్నింటిని నాపై క్రుమ్మరించుము. నీ వాక్యములోని సత్యమును గ్రహించుటకు కృపను నాకు దయచేయుము. ఆ సత్య వాక్యమును నా జీవితమునకు అన్వయించుకొనే లాగున సహాయము చేయుము.*

*నీవు వాగ్దానము చేసిన జీవమును మరియు నిరీక్షణను గూర్చిన వాక్యమును నాకు దయచేయుము. ఇతరులకు యేసుక్రీస్తు యొక్క నామములో ఈ వాక్యమును అధికారముతో ప్రకటించుటకు నా పెదవులను దీవించుము. క్రీస్తు యొక్క నమ్మకమైన సత్య సాక్షిగా ఉండుటకు నాకు ధైర్యమును దయచేయుము. ముస్లింల పట్ల ప్రేమను అధికం చేయుము మరియు క్రీస్తు ప్రేమను వారికి ప్రకటించుటకు నాకు ఆశను కలుగజేయుము.*

*ఈ విషయములన్నియు నా ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామమున వేడుకొని ప్రకటించుచున్నాను. ఆమెన్.*